ANN తెలుగు
# మహా పత్రిక
24-02-2026
వరంగల్






## ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

మున్సిపాలిటీ ఎన్నికల కారణంగా గత రెండు వారాలుగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి రద్దు కావడంతో నిన్న జరిగిన ప్రజావాణి కి జిల్లా ప్రజలు పోటెత్తారు. దాదాపు మధ్యాహ్నం 3:30 వరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎంతో ఓపికగా ప్రజల సమస్యలను వింటూ వారి నుండి దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.



# నాయిని ఫైర్

### కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు

బిఆర్ఎస్ నేతలు గుండాల మాదిరిగా వ్యవహరించడం సిగ్గుచేటు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డ నాయిని

బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్త పై జరిగిన దాడి ఘటన పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం నాయిని మీడియాతో మాట్లాడుతూ అధికారం కోల్పోయినా కొంతమంది ప్రతిపక్ష నేతలు ఇంకా గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలంలో అధికారులపై దాడులకు పాల్పడిన నాయకత్వం ఇప్పటికీ అదే స్వభావంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.


06

హన్మకొండ మహా

## కేయూలో చికెన్ కోసం
# వార్

హన్మకొండ జిల్లాలోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని క్యాంటీన్లో ఆదివారం చికెన్ పంపకాల్లో తలెత్తిన గొడవలు కాస్త విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసిన ఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. హాస్టల్‌లో లంచ్ తర్వాత మిగిలిన చికెన్‌ను పంచుకోవడంలో గొడవ మొదలై విద్యార్థులు గుంపులుగా చేరి విచక్షణా రహితంగా కర్రలతో కొట్టుకున్నారు.





04

### అభివృద్ధి పనులను పూర్తి చేయండి

గ్రేటర్ వరంగల్ పరిధిలో అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమీక్షించారు.



### విద్యే బంగారు భవిష్యత్తుకు పునాది

ఉన్నత స్థాయికి చేరాలన్న అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న విద్యా ర్థులు ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు .



05

### భూమి పూజకు మంత్రికి ఆహ్వానం

మహా వరంగల్ బ్యూరో:
సైబరాబాద్ నలగండ్ల లో మార్చి 8న నిర్వహించనున్న నూతన ఇస్కాన్ టెంపుల్ లక్షమందికి అన్నదానం చేసే మహా వంటశాల భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను ఇస్కాన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

## పాద పూజతో పరవశించిన గురువులు

### ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం లోని ఆర్యవైశ్య ఉన్నత పాఠశాల 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులకు పాద పూజ చేసి వారి గురుభక్తి ని చాటుకోగా విద్యార్థులు చేసిన పాదపూజ తో వారు పరవశించి పోయారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వివిఎల్ నరసింహచార్యులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలను, చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తించుకొని ఎంతో ఆప్యాయంగా గురువుల మీద ఉన్న గురు భక్తి ని నేడు చాటుకున్నారు. అంతేకాకుండా గురువులకు పాద పూజ చేసి మేము ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకాలను మిక్కిలి ఆనందాన్ని ఉపాధ్యాయులందరికీ అందించారని పేర్కొన్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ వీలు చూసుకుని వచ్చి ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ , రామ్మోహన్, రామలింగం, విమలాదేవి, పూర్ణిమ, బాలరాజు, సెక్రటరీ రాజేశ్వరరావు మరియు విద్యార్థులు శరత్, శ్రీకర్, సదానందం, రాఘవ , డా. రాధ, రమాదేవి , రాధిక , శ్రీదేవి , అశోక్, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.





## ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయండి

### బల్దియా ప్రజావాణిలో సెంచరీ దాటిన ఫిర్యాదులు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా ఫిర్యాదులను పరిష్కరించే దిశగా సంభందిత అధికారులు పని చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్ స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా.. టౌన్ ప్లానింగ్ 54, ఇంజనీరింగ్32,రెవిన్యూ 08 హెల్త్ – శానిటేషన్12, నీటి సరఫరా 07, విపత్తు నిర్వహణ01, మొత్తంగా 114 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

### ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** మున్సిపాలిటీ ఎన్నికల కారణంగా గత రెండు వారాలుగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి రద్దు కావడంతో నిన్న జరిగిన ప్రజావాణి కి జిల్లా ప్రజలు పోటెత్తారు. దాదాపు మధ్యాహ్నం 3:30 వరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎంతో ఓపికగా ప్రజల సమస్యలను వింటూ వారి నుండి దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డిఎంహెచ్వో డా. సాంబశివరావు, హౌసింగ్ పీడీ శ్రీవాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యల పై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారుల సమక్షంలోనే సంబంధిత శాఖాధికారులతో చర్చించి, సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిష్కారం సాధ్యంకాని దరఖాస్తుల విషయంలో సంబంధిత అభ్యర్థులకు స్పష్టమైన కారణాలు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 150 దరఖాస్తులు అందగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 56, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించినవి 38, ఇతర శాఖలకు సంబంధించినవి 56 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నందున, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేస్తూ నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ఏనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటీన్ నిర్వాహకులకు గత 25 రోజులుగా క్యాంటీన్ మూసివేయడం పట్ల ఇటీవల పత్రికల్లో ప్రచురించిన విషయంపై కలెక్టర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిర్వాహకులు క్యాంటీన్ నెలవారీ అద్దె 10000 వేలు ఉన్నదని అద్దె కాస్త తగ్గించాలని కలెక్టర్ కు విన్నవించగా ముందుగా వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా క్యాంటీన్ ను రోజు తెరిచి వ్యాపారం కొనసాగిస్తూ అందరికీ రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని సూచిస్తూ అద్దె అంశాన్ని తదుపరి పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా వృద్ధులు, సామాజిక సంక్షేమం, పింఛన్లు వంటి అంశాలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమం,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపిస్తూ, మానవీయ దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడిఓ పుష్పలత, వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

### తహసీల్దార్ల తో కలెక్టర్ సమీక్ష

ప్రజావాణి అనంతరం జిల్లాలో కొనసాగుతున్న “స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ మ్యాపింగ్” కార్యక్రమంపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసంబంధిత రికార్డుల ఖచ్చితత్వం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లు లేకుండా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.





# విద్యే బంగారు భవిష్యత్తుకు పునాది

- ఏ బి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక సందర్శన
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల పరిశీలన

**మహా వరంగల్ బ్యూరో:** ఉన్నత స్థాయికి చేరాలన్న అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న విద్యార్థులు ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు .

సోమవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కల్పించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో , ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు .

జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షల సమయం లో విద్యార్థుల్లో ఏర్పడే భయాందోళనలను తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రధానంగా నాలుగు రకాల భయాలు ఉంటాయని – తల్లిదండ్రుల పట్ల భయం, ఉపాధ్యాయుల పట్ల భయం, చదువు పట్ల భయం, భవిష్యత్ పట్ల భయం – ఇవన్నీ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించడానికి ''స్ఫూర్తి'' కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకున్నట్టు భావించి వారికి వ్యక్తిగతంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారిలో నమ్మకం పెంపొందించి, సానుకూల దృక్పథాన్ని కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక దశ పదో తరగతి అని, ఈ దశలో సరైన మార్గదర్శకం అవసరమని చెప్పారు. అదేవిధంగా, ప్రతి రోజు ఉదయం ''వేకప్ కాల్'' ద్వారా విద్యార్థులను నిద్రలేపి చదువుపై దృష్టి కేంద్రీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రంగయ్య నాయుడు, ఎంఈ ఓ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి**



**హనుమకొండ మహా:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను అధికారులు పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఇతర అధికారులతో కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 165 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని పి ఐ ఓ లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు కూడా పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పబ్లిక్ డోమైన్ లో పెట్టాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీవిపి పాయింట్‌లను శుభ్రం చేయకపోవడంపై కమిషనర్ అసంతృప్తి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**మహా వరంగల్ బ్యూరో:** చెత్త వేసే ప్రదేశాలు జీ వి పి శుభ్రం చేయని జవాన్ లకు జరిమానాలు విధించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. సోమవారం హన్మకొండ పరిధి 4, 9 డివిజన్ ల పరిధి లోని కాకతీయ కాలనీ అక్షర కాలనీ కే యు సి రోడ్డు ఓల్డ్ రాయపుర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సానిటేషన్ పరిశీలనలో చేపట్టి సమర్థవంతం గా చేస్తుట్టకు జవాన్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ జీ వి పి లను క్లియర్ చేయని ఇద్దరు జవాన్లకు రూ.2 వేలు చొప్పున జరిమానాలు విధించాలని, నిర్దేశిత సమయం లో జీ వి పి పాయింట్ లను శుభ్రం చేయకపోవడం, ఓపెన్ డంప్ గార్బేజి ఎక్కువగా నిలిచి ఉండడం వల్ల అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ పెనాల్టీ విధించాలని ఆదేశించారు. టైమ్ షెడ్యూల్ లో జీ వి పి లను క్లియర్ చేయించాలని సోర్స్ సెగ్రిగేషన్ లో వేగం పెంచాలని, స్వచ్ఛ ఆటో లు 100% తడి చెత్త సేకరణ చేయాలని,డ్రైన్ లను ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ జవాన్ లకు కేటాయించిన రిజిస్టర్ లో ఆ రోజు చేసిన శానిటేషన్ కార్యక్రమాలను నమోదు చేయాలని పెద్దమ్మ గడ్డ వద్ద ఉన్న కల్వర్టు వద్ద ఉన్న ఓపెన్ డంప్ ను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవి కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ హరి కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# శాంతి భద్రతలకు భంగం కలిగించోద్దు

## మట్టేవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంజీఎం జంక్షన్ వద్ద తేదీ 23 02 2026 ఉదయం 7 00 గంటలకు ఎటువంటి అనుమతులు లేకుండా ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ఆందోళనకు గుమ్మి కూడారని ఈ సమాచారం ఉదయం 07.30 గంటలకు ఫిర్యాదుదారుడు ఎల్ డబ్ల్యూ -1 లచ్చయ్య, ఎస్.ఐ మట్టెవాడ సెల్ నెంబర్ 8712566701 ద్వారా నివేదించారు. ఎస్సై తన సిబ్బంది కె రమ్య ఉమెన్ పి.సి- 2454 , కె ఉమాదేవి ఉమెన్ పి సి-1779, సీహెచ్. సుమలత ఉమెన్ పి సి-277 లతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి సంఘటనా స్థలానికి చేరుకుని, హైదరాబాద్ లోని కమిషనర్ ఆఫ్ ది హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిఎమ్-హెచ్ఎస్ క్యాంపస్, కోటి వద్ద ధర్నా నిర్వహించేందుకు గుమికూడిన 15 మంది ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. ఆశా వర్కర్ల జీతం తగ్గింపు ప్రతిపాదన ఉపసంహరణ, నెలకు రూ. 18,000 వేతనం ప్రతి నెల 1వ తేదీన చెల్లింపు, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, ఎఎన్సీ పిఎన్ సి టార్గెట్ల రద్దు వంటి డిమాండ్లతో ఆందోళనకు సిద్ధమవుతున్నారని వీరి ఆందోళన వల్ల శాంతిభద్రతలకు భంగం కలగవచ్చని భావించి ముందస్తు చర్యగా వారిని అదుపులోకి తీసుకుని మట్టెవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారని ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు.

# కేయూలో చికెన్ కోసం వార్



**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా లోని కాకతీయ విశ్వవిద్యాలయం లోని క్యాంటీన్లో ఆదివారం చికెన్ పంపకాల్లో తలెత్తిన గొడవలు కాస్త విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసిన ఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. హాస్టల్లో లంచ్ తర్వాత మిగిలిన చికెన్ను పంచుకోవడంలో గొడవ మొదలై విద్యార్థులు గుంపులుగా చేరి విచక్షణారహితంగా కర్రలతో కొట్టుకున్నారు. వీరిలో ఎంబీఏ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, ఎకనామిక్స్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని సమాచారం. ఈ వీడియోలు సోమవారం ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు చదువుతున్న విద్యార్థులే విచక్షణ కోల్పోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.



# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి వివిధ ఇంజనీరింగ్ పనులపై సమీక్షా





**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ పరిధిలో అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో జనరల్ ఫండ్ లో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల ను మార్చి లోగా పూర్తి చేయాలని, వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరా లో ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నగరంలో గల అన్ని ఫిల్టర్ బెడ్ లలో కెమికల్స్ అందుబాటు లో ఉంచుకుంటూ నీటి సరఫరా లో ఇబ్బంది లు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నగరం లోని సుందరయ్య నగర్ పార్క్, కీర్తి నగర్ పార్క్, చిల్డ్రన్ పార్క్ , ఉర్సు బండ్ నిమజ్జనం పాయింట్ వద్ద గల స్టైచ్ ల తో పాటు హన్మకొండ జంక్షన్ పునరుద్ధరణ పనులను సమీక్షించి వేగవంతం గా పూర్తి చేయుటకు సూచనలు చేశారు, గత కౌన్సిల్ సమావేశాలలో ఆమోదం పొంది టెండర్ పూర్తి అయిన ఎలక్ట్రికల్ లైట్లు ఏర్పాటు పురోగతి పనుల ను సమీక్షించారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ తో పాటు డి ఈ లు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం కప్ ముగింపు కార్యక్రమం

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే నాయిని






**హన్మకొండ మహా:** జిల్లాస్థాయి ఛీఫ్ మినిస్టర్స్ కప్ ముగింపు కార్యక్రమం హనుమకొండలోని జేఎన్ ఎస్ స్టేడియం లో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ఉత్సాహ భరితంగా సాగిన క్రీడా పోటీలకు ముగింపు పలుకుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నియోజకవర్గ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డి వై ఎస్ ఓ అశోక్,నాయకులు లక్ష్మణ్ ,సారంగపాణి ఇతర అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిజాం ఖాసీం రజ్వీ పాలన తలపిస్తున్న రేవంత్ పాలన

- రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పి, అరాచకం రాజ్యమేలుతోంది
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- అండర్ బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**మహా వరంగల్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఒకవైపు ఎమ్మెల్యేల పైనే దాడులు జరుగుతుంటే మరోవైపు సామాన్యుల పై కూడా నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయి. నిర్మల్‌లో కారులో ప్రయాణిస్తున్న ఓ కుటుంబాన్ని నడిరోడ్డుపై అడ్డగించిన కొందరు దుండగులు కనీసం ఆడబిడ్డ అని కూడా చూడకుండా అత్యంత దురుసుగా ప్రవర్తించి, దాడికి తెగబడ్డారు. ఇంతటి అమానుష ఘటనను యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, ఆ దుర్మార్గుల పై ఇప్పటి వరకు కనీస చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండిపడ్డారు. రాష్ట్రంలో కనీసం పూర్తిస్థాయి హోంమంత్రిని సైతం నియమించకుండా.. శాంతిభద్రతను పూర్తిగా గాలికి వదిలేసి, సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఏమాత్రం పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరిని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని రవికుమార్ తీవ్రంగా ఖండిస్తూ, బాన్సువాడలో జరిగిన హింసలో గాయపడిన కుటుంబాలను పరామర్శించడానికి, అలాగే ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి ని కలవడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షులను అడ్డుకుని అరెస్ట్ చేసి బొలారం జైలుకు తరలించడం అప్రజాస్వామికం, అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఈ విధంగా నిర్బంధించడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ చర్య పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ప్రతి చర్యను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బిజెపి శ్రేణుల తో కలిసి వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రబారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్ బిజెపి రాష్ట్ర నాయకులు గందె నవీన్ కుమార్, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్, ఎరుకుల రఘునారెడ్డి, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, పలు మండలాల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో యువతను కోల్పోతున్నాం

**హన్మకొండ మహా:** రోడ్డు నిబంధనలు పాటించకుండపోవడంతో దేశ భవిష్యత్తైన ఎంతో మంది యువతను రోడ్డు ప్రమాదాల్లో కోల్పోతున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే ''అరైవ్ అలైవ్ '' రెండవ విడత కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ అధ్వర్యంలో హన్మకొండలోని వాగ్దేవి కళాశాల విధ్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ '' అరైవ్ అలైవ్ '' ఏర్పాటు చేశారు. ముందుగా ఈ కార్యక్రమములో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విధ్యార్థులకు ప్రతి వాహనదారుడు పాటించాల్సిన ట్రాఫిక్ నిబందనలు, వాటిని అతి క్రమిస్తే జరిగే పరిణాలపై ట్రాఫిక్ అధికారులు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ విధ్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను తీసుకుంటూ వాహనం నడపాలని,ఇదే వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూ ఇతరుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత వాహనదారుడిపై వుందని. వాహనదారుడు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపటం ద్వారా ప్రమాదాలకు గురైయ్యే అవకాశాలు ఎక్కువని, తన థ్రిల్ కోసం వాహనదారుడు వాహనం నడపటం చాలా ప్రమాదకమని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని. ఇలాంటి చర్యల కారణంగా కుటుంబ సభ్యులు ఎంతో నష్టాపోతారని, కావున ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూ డిఫెన్సీ డ్రైవింగ్ చేయాలని సిపి విద్యార్థులకు సూచించారు. గత సంవత్సరంలో హత్యలు లేదా ఇతర కారణాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏనిమిది వందల మంది మరణించారు. కాని రోడ్డు ప్రమాదాల కారణంగా గతే ఏడాది 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడటం చాలా





బాధకరమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ట్రాఫ్బిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపాల్సిందిగా తెలియజేయాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామంటూ విద్యార్థుల చేత ట్రాఫిక్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపి సత్యానారయణ, ఇన్స్పెక్టర్లు వెంకన్న,సీతరెడ్డి,సుజాత, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ శేషాచలం, కరస్పాడెంట్ శ్రవణ్ రెడ్డి హరిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.



# కొమ్మిని సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 39 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిని సురేష్ జన్మదిన సందర్భంగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ టెంపుల్ భూమి పూజకు మంత్రికి ఆహ్వానం



**మహా వరంగల్ బ్యూరో:** సైబరాబాద్ నలగండ్ల లో మార్చి 8న నిర్వహించనున్న నూతన ఇస్కాన్ టెంపుల్ లక్షమందికి అన్నదానం చేసే మహా వంటశాల భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను ఇస్కాన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శ్రీకృష్ణుడికి అంకితమై నిర్మించనున్న ఈ దేవాలయానికి సంబంధించిన స్థల కేటాయింపులో మంత్రి కీలక పాత్ర పోషించారని నిర్వాహకులు తెలిపారు. ఆమె సహకారంతోనే భూమిపూజ కార్యక్రమం త్వరితగతిన నిర్వహించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక వికాసంతో పాటు సమాజ సేవలో ఇస్కాన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా పేదలకు అన్నదానం అందించడం గొప్ప కార్యక్రమమని కొనియాడారు. రాష్ట్రంలో నిర్మించనున్న ఈ విస్తృత దేవాలయ భూమిపూజకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి సహా ఇతర మంత్రులను కూడా ఆహ్వానించాలని సూచించారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా జరగనున్న ఈ కార్యక్రమంలో భక్తులు, ఆధ్యాత్మిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు ఈ ఆలయం కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





# నాయిని ఫైర్

- కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- బిఆర్ఎస్ నేతలు గుండాల మాదిరిగా వ్యవహరించడం సిగ్గుచేటు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే  పై విరుచుకుపడ్డ నాయిని

**హన్మకొండ మహా:** బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్త పై జరిగిన దాడి ఘటన పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో వరంగల్ పోలీస్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం నాయిని మీడియాతో మాట్లాడుతూ అధికారం కోల్పోయినా కొంతమంది ప్రతిపక్ష నేతలు ఇంకా గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలంలో అధికారుల పై దాడులకు పాల్పడిన నాయకత్వం ఇప్పటికీ అదే స్వభావంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. బి ఆర్ ఎస్ కార్పొరేటర్ మా కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. గతంలో తోట పవన్‌పై జరిగిన దాడిని కూడా గుర్తుచేస్తూ, ఇది ఒంటరి ఘటన కాదని, క్రమపద్ధతిలో జరుగుతున్న దాడుల శ్రేణిలో భాగమని అన్నారు. నిన్నటి ముఖ్యమంత్రి పర్యటనపై అవాకులు చెవాకులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. మా ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సందర్భంలో ఓపిక పాటించాలని సూచిస్తున్నప్పటికీ, ఆ సహనాన్ని ప్రతిపక్షాలు బలహీనతగా భావిస్తున్నాయని నాయిని వ్యాఖ్యానించారు. ఇక పై కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలు కులం, ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర పోలీస్ శాఖ ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిన్నటి ఘటనలో మా కార్యకర్త ప్రాణాపాయం జరిగి ఉంటే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, రాజకీయ లాభాల కోసం జిల్లాను ముక్కలు చేశారని ఆరోపించారు. గతంలో భద్రకాళి ఆలయ పరిసరాల్లో గుడిసెల తొలగింపు పై తీర్మానం చేసింది అదే నాయకత్వమని, ఇప్పుడు అమ్మవారి పేరుతో రాజకీయాలు చేయడం ద్వంద్వ వైఖరని పేర్కొన్నారు. భద్రఖాలి అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఆపాలని సూచించారు. ప్రశాంత నగరాన్ని అస్థిరపరిచేలా వ్యవహరిస్తే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అనేక హింసాత్మక ఘటనలకు కూడా అదే నాయకత్వం ప్రోత్సాహం ఇచ్చిందని ఆరోపించారు. పదేళ్ల అధికార కాలంలో కాలనీ, డివిజన్ స్థాయి సమస్యలపై దృష్టి సారించని వారు ఇప్పుడు ప్రజా ప్రయోజనాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అక్రమ సంపాదనలతో రాజకీయాలు చేయడం ఆపాలని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పటికీ మా సహనం బలహీనత కాదని, అభివృద్ధి మా సిద్ధాంతమని, కక్షపూరిత రాజకీయాలు మా స్వభావం కాదని స్పష్టం చేశారు. కార్యకర్తల రక్షణ విషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలోనూ రాణించగలం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన పోలీస్ క్రీడాకారులకు అభినందన సభ

**హన్మకొండ మహా:** మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు అభినందన సభను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గోన ఈ అభినందన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముందుగా పతాకాలను సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారులు సంయుక్తంగా కలసి వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హాకీ జెర్సీని బహూకరించడంతో పాటు, ఈ రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో టెబుల్ టెన్నిస్ క్రీడలో కాంస్య పతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా సీపీ పతకాన్ని అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ క్రీడాకారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా పతకాలను గేలిచిన క్రీడాకారులతో పాటు, ఈ క్రీడల్లో పాల్గోన్న క్రీడాకారులకు సైతం అభినందనలు తెలియజేస్తూ, వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఈ రాష్ట్రా స్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో పతకాలను కైవసం చేసుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని. ఇదే ప్రదర్శన రాబోవు రోజుల్లో కనబర్చాలని, ముఖ్యంగా జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి తప్పక సహకారం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు దార కవిత, అంకిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి,శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య,సురేంద్ర,జితేందర్ రెడ్డి, మధుసూదన్, అంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,ఇన్‌స్పెక్టర్ షూకూర్, ఆర్.ఎస్.ఐ శరత్,మణికృష్ణ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

